# INDEX BOOK PART - A


1. ముందుమాట, మంచిమాట (1-7)
2. శ్రీ పీటరు సింగ్ గారు ఆత్మీయ వరాల పంట (8-15)
3. శ్రీ నీలమ్ ఫ్రాన్సిస్ గారు సమీప బంధువు తమ్ముడైన ఆత్మబంధువు అభినందన (16-17)
4. శ్రీ గంటా సుధాకర్ గారి కుమారుడు గంటా ప్రసన్నకుమార్ గారి ప్రశంసలు (18-21)
5. ప్రియమైన తమ్ముడు గంటా దేవానంద్‌బాబు వ్రాసిన సమీక్ష (21-24)
6. షాలోం మినిస్ట్రీస్ చరిత్ర ఆశయాలు (www.shalominfo.org.in) (25-26)
7. స్వకీయులలో పరలోక ధ్యానం (27-43)
8. శ్రీ పీటరు సింగ్‌గారి గీతాలలో రమ్యమైన మధురభావాలు (41-50)

# ముందుమాట



" నీ ఉపదేశముల వలన నీవు నన్ను బ్రతికించితివి
నేనెన్నడును వాటిని మరువలేను"
కీర్తనలు 119 : 93

సహోదరి శ్రీమతి గ్రేస్ విజయగారు గత మూడు దశాబ్ధాలకుపైగ సుపరిచితులు మేమంతా గతంలో వన్‌టౌన్ లూథరన్ సంఘసభ్యులం గుడ్‌ఫ్రైడేలో మాట్లాడు 7 మాటలలో సహోదరి ఒక మాట నేను ఒక మాట, తన్పని సరిగ మాట్లాడేవారము. వారు అనేకమైన విషయాలను సేకరించి వాటిని వారి ఉపన్యాసాలులో పొందుపరిచి ప్రభువు నామమును మహిమ పర్చుచు మాట్లాడేవారు. వారు మంచి విశ్వాసము గల కుటుంబము నుండి వచ్చి, దేవుని గురించి వారికి తెలిసిన విషయాలను తనతోవున్నవారికి అందించాలనే అభిలాష వారికి వున్నది. స్త్రీల సమాజములో పాల్గోనుచు దేవుని వాక్యాన్ని తోటి సహోదరులకు అందించేవారు. స్నేహితులతో కలిసి ఇంటిలో సమావేశమై దేవుని విషయాలను, సాక్ష్యాలను ఇతరులతో పంచుకోనేవారు.

ఒక ప్రక్క లెక్కలు టీచరుగా తన బాధ్యత నిర్వహిస్తూ, కుటుంబ విషయాలను చూచుకొనుచు అనేక హైందువులతో స్నేహము చేయుచు వారి కొరకు ప్రార్ధిస్తూ వారిని ప్రభువు యొక్క రక్షణానుభరములోకి నడిపించారు. అన్య మతాల నుండి ప్రభువును ఎరిగినవారి తో సంభాషిస్తూ వారి సాక్ష్యాలను సేకరించేవారు. వారి ముగ్గురు పిల్లలలో పెద్దకుమారుడు ఇంజనీరుగా, కుమార్తె, చిన్నకుమారుడు ఇరువురు డాక్టరులుగా అమెరికాలో స్థిరపడుట వలన సహోదరి వారి భర్తగారైన శ్రీ సుందరరావుగారు ఇప్పుడు వారి రిటైర్‌మెంట్ తరువాత అమెరికాలో వారి బిడ్డల దగ్గర ఉంటూ సమయమును వ్యర్థపరచకుండా అనేకులతో పరిచయాలు పెంచుకొని తాను సేకరించిన సాక్ష్యాలను పుస్తక రూపంలోనికి తీసుకొనివచ్చారు.

అనేక మంది జీవిత చరిత్రలను సేకరించి తెలుగులోనికి అనువదించి వారి పెన్షన్ డబ్బుతో పుస్తకాలను ముద్రించి వాటిని తనకు తెలిసివారికి తెలియని వారికి ఉచితముగా అందిస్తూ దేవుని సేవలో బహూగా వాడబడు చున్నారు. ఇందుకు వీరి భర్తగారు పిల్లలు సహకరించుట వలన వారెంతైన అభినందనీయులు సాక్షాలతో కూడిన పుస్తకాలు, దేవుని సేవకుల యొక్క జీవిత చిత్రాలు కలిపి ఇప్పటికి 25 పుస్తకాలను ముద్రించి అవి ఉచితంగా వివిధ సంఘాలకు, విశ్వాసులకు అందించారు.

వారు జీవితములో అనేక శ్రమలను భరించి చేదు అనుభవాల గుండా ప్రయాణము చేసి ప్రభువుకు ఒక బలమైన సాక్షిగా వున్నారు. పెద్దకుమారుడైన డేవిడ్ రవికుమార్ మరణము సహోదరికి ఒక బల్లెపు పోటులాంటిది క్రీస్తు ప్రభువు తల్లియైన మరియమ్మ హృదయములోనికి ఏవిధంగా ఖడ్గముగా దూసుకొని పోయిందో అదే విధంగా తనకుమారుని మరణము తన హృదయములోనికి దూసుకొనిపోయిన ఖడ్గము అయినప్పటికి మహాకృప, కనికరము కలిగిన ప్రభువైన యేసు స్నేహితుల ద్వారా,బంధువుల ద్వారా ప్రార్ధనల ద్వారా వారి కన్నీరు తుడిచారు. యిన్ని సమస్యలతో సహోదరి ప్రభువు పాదాలను వదలక తన కన్నీటిని ప్రభువు పాదాల దగ్గరు కుమ్మరించి ఓదార్పు పొందుతున్నారు.

లోకరక్షకుడైన క్రీస్తు ప్రభువు వారికి “రచన” అను చక్కటి వరాన్ని ప్రసాదించారు. వారి సాక్ష్యాలతో కూడిన పుస్తకములు ఈతరం సాక్షులు చదివి అనేకమంది మారు మనస్సు పొంది ప్రభుని వెంబడించుచున్నారు. ఇది ఒక సుదీర్ఘ ప్రక్రియ ఇది కొనసాగుతూనేఉన్నది. తల్లిదండ్రులైన గంటా జాన్‌గారు, సంతోషమ్మ గార్ల ప్రార్ధనల ఫలితంగా..

పెద్దఅన్నగారైన రెవ. పీటర్ సింగ్ గారు, చినన్న సుధాకర్‌గారి గుర్తింపు, తమ్ముడు దైవ సేవకుడు బ్రదర్ బాబు వీరి సోదరీమణులు, స్నేహితులు, అభిమానుల ప్రోత్సాహము ప్రార్ధనల ఫలితంగ సహోదరి రచన, వ్యాసాంగము నిరంతరము సాగుతుంది. వారి రచనలు అనేకము నేను చదివాను. ప్రతి పుస్తకములో సహోదరి విశేషకృషి, ప్రభువు సేవ కొరకు తన తపన కనిపిస్తూ ఉంది. వారి రచనలు నన్ను కూడ ఎంతగానో ప్రభావితం చేశాయి. కరుణామయుడైన ప్రభువు వారికి ఓదార్పునిచ్చి, మంచి ఆరోగ్యమునిచ్చి ఇంకా అనేక పుస్తకములతో అనేకులతో క్రీస్తు ప్రేమను పంచి పెట్టాలని, అనేకులను ఆశీర్వాదకరమైన పుస్తకాలు వారి కలం నుండి రావాలని ఒక దైవ సేవకుడుగా ఒక సహోదరుడుగా ప్రభువును ప్రార్ధిస్తువారిని అభినందిస్తున్నాను.

ప్రభుని సేవలో..

**డి.యస్. సుందరరావు**
M.A.,M.phil.,
Associate Professor of English (Rtd)

# మంచిమాట



ప్రియ ప్రభుని ఘనమైన నామమునకు సదా మహిమ ఘనత కల్గుగాక క్రీస్తు దివ్య చరణములపై నిలిచిన సుమమాలనై నేను నిన్ను స్పర్శిస్తాను. ప్రభూ, నజరేతువాడా, నేను నిన్ను చూడాలని ఆశతోనున్నాను. నీపాద సేవచేయాలి తరించాలనే నా ఆకాంక్ష యిదే పెద్దన్నయ్య పీటర్‌సింగ్‌గారి జీవిత పరమార్థము, ఆశయం. ఈ భావాలను 500 పైగా పాటల రూపంలో ఆరాధన, ప్రార్థన, విజ్ఞాపన, స్తుతి ప్రశంసలతో నిరీక్షణతో వ్రాసిన రచనలు, సి.డిలు, సువార్త టి.వి., కల్వరి టి.వి., ప్రసంగాలు అనేకులను ఆత్మీయంగా ఉజ్జీవ పరచి చైతన్యవంతుల్ని చేసింది. ప్రభువునకు సమర్పించిన జీవితాన్ని ఆయన కోరిన రీతిలో రూపమిచ్చి ఉపయోగించు కోగలరు.

ఆంధ్రప్రదేశ్‌లో విజయవాడ సమీపంలో మారుమూల ప్రాంతంలో యాదవుల బజారులో, ప్రసాదంపాడులో తన స్థావరాన్ని షాలెం మినిస్ట్రీస్ పేరున స్థాపించి, చేసిన పరిచర్య సుగంధాలు ప్రపంచంలో నలుమూలలూ వ్యాపించాయి. వింతైన సృజనాత్మక తలాంతులు సక్రమంగా వాడు కోగల ప్రతిభావంతుడై, నమ్మకమైన మంచి దాసునిగా నిలిచాడు.

బాల్యం నుండి పీటర్ సింగ్ అన్నయ్య సాధు స్వభావంతో సౌమ్యునిగా తన పనిచూచుకోనెవాడు. విజయవాడ లయోలా కాలేజీలో బి.ఏ. పూర్తి చేసాడు. ఆడుతూ, పాడుతూ సర్దాగా అపజయమెరుగని రీతిగా గడిపేసాడు. ఉయ్యూరు పంచదార ఫ్యాక్టరీలో సీజనల్ ఉద్యోగిగా పనిచేసాడు. తన 22వ యేటనె వివాహము జరిగింది. పెద్ద వదిన ఎలిజబెత్ దేవదర్శినిగారు మంచి సాంప్రదాయగల క్రైస్తవ గృహంలో ఈతకోటి ప్రకాశంగారైన గతంలో ఎ.యి.ఎల్.సి. ప్రెసిడెంటుగారి అన్నయ్య మోజెస్‌గారి కుమార్తె ముచ్చటగా ముగ్గురు ఆడపిల్లలకు తండ్రిగా నిలిచాడు. సుజాత, శశి, సునీతలు నేడు మంచి విశ్వాసులుగా భక్తికల్గి కుటుంబాలను భర్తల సహకారంతో క్రీస్తు కోరిన రీతిగా జీవించుట దేవుని కృపయే. హాయిగా నవ్వుతూ పాటలు పాడుతూ ఉత్సాహంగా ఉల్లాసాంగా జీవించేవారు.

గతంలో ఆర్థికంగా ఇబ్బందులున్ననూ లేనట్లే ధైర్యంతో సమస్యల నెదుర్కున్నారు. అన్నయ్య వదినలది ఆదర్శదాంపత్యమే. ప్రేమగల వదిన ప్రార్థన ద్వారా ఓస్త్రీ నీ భర్తను రక్షించుకొనెదవో అనేమాట నిజము చేసింది. యిద్దరూ విశ్వాసులుగా నిలిచారు.

అన్నయ్య స్థాపించిన షాలెం బాపిస్టు సంఘంలో ఆయన రచించిన పాటలు పాడుటలో ఆనందించేవారు. ఎల్సి వదిన ఆ నాలుక క్యాన్సరు వ్యాధితో మరణించగా అన్నయ్య బాధలోనే చాల పాటలు రచించాడు. భార్య విశ్వాస వీరురాలిగా గొప్ప సాక్షము మిగిల్చి ఆదర్శ మహిళగా గొప్ప పేరు పొందింది. మా అమ్మ, నాన్నల ప్రోత్సాహంతో  రెండవ వివాహముగా ఎల్వి గారిని ప్రభువు గొప్ప ప్రణాళికలో నిర్ణయించారు. ఆమె ఫిన్‌ల్యాండు వాస్తవ్యరాలు మిషనరీగా ఉండేది. వీరి వివాహము అనుబంధంలో  అనేక పేదబిడ్డలకు తల్లితండ్రులుగా బేతనీ చిల్డ్రన్ హోమ్ స్థాపించుట, స్కూలు, చర్చి, స్వచ్ఛంద సేవలు ఉజ్జీవకూటములు నిర్వహణ, ఈ కార్యక్రమాలతో పాటు సువార్త టి.వి. పరిచర్యలు, కల్వరి టి.వి. గుర్తింపు ద్వారా కృష్ణాజిల్లాలో అనేకులు ఆత్మీయమేలు పొందారు. అద్భుతంగా అన్నయ్య సేవలను ప్రభువు దీవించి ఫలింపజేసారు.

గంటా సంతోషమ్మాగారైన మా అమ్మ కొండంత అండగా ఉంటూ అన్నయ్య సేవను ప్రోత్సహించేవారు. ఒక వ్యక్తిని బలపరచి గొప్ప ఆత్మీయ బలంలో ఆత్మీయ దృష్టితో సేవకు అంకితం చేయు బాధ్యత సంస్థపై నున్నదని అన్నయ్య సర్వదాతలంచేవారు. మనం ఈ లోకంలో ఏది పోగొట్టుకొన్నాను ఎన్నో రెట్లు తిరిగియిస్తారు. అని నమ్మేవారు మా తోబుట్టువులంతా ప్రథమ సంతానమైన అన్నయ్య సేవలను ప్రశంసిస్తూ, ఆయన పాటలో అర్థం గ్రహించి లోతైన ఆత్మీయ సత్యాలను బట్టి ప్రభువు ఆయనను వాడుకోని రీతిని బట్టి చాల స్తుతించి దేవుని ఘనపర్చుతూనే వున్నాము. చిన్నన్నయ్య సుదాకర్‌గారు ఇంజనీరుగా నుండి బైబిలు పఠనలో ఆసక్తితో మంచి ప్రసంగాలను అన్నయ్యకు అందిస్తూ వారి సంభాషణలతో క్రీస్తును గూర్చి ముచ్చటించుటలో  ఆనందించేవారు.

బాబు గంటా దుబాయి నుండి తరచుగా అన్నయ్యను సందర్శిస్తూ, సేవను ప్రోత్సహిస్తూ, పాస్టర్ల సదస్సు నిర్వహిస్తూ సువార్త వనరులు, జారెడు కుర్చీలు, కంపూటర్లు భక్తులందించిన మేరకు పీటర్ సింగ్ అన్నయ్య పరిచర్యకు అండగా నిలిచారు. నాటినుండి నేటికి ప్రతి కార్యక్రమాల పరివేక్షణలో బాధ్యతగా సంప్రదించి ప్రేమకనపర్చేవారు. గతంలో నేను వ్రాసిన పుస్తకాలలో ఈ తరంలో యేసు సాక్షులు ప్రచురణలో పీటర్ సింగ్ అన్నయ్య సాక్షము వ్రాయగా నన్ను చాల ప్రశంసించాడు. స్వకీయులతో పరలోకధ్యానం అనే వ్యాసంలో మా గంటావారి సంతానంలో తొమ్మిదిమంది గూర్చి వివరణ చూచి "అమ్మా విజ్జీ మన గంటా కుటుంబ ఔన్నత్యాన్ని నిలిపి ముళ్ళ మద్య సువాసన గల గులాబిలాగా నిలిచావని కన్నీటితో ఆలింగనము చేసికోని ఆభినందించుట నేనెన్నడూ మరువలేను. అంతటి అపురూప ప్రేమచూపాడు.

మా పెద్దక్కయ్య డాక్టరు వసంతక్కకు పెద్దన్న పీటరు పింగ్ అన్నయ్య పాటలు భక్తిపరిచర్య పట్ల ప్రత్యేక ఆరాధన ప్రేమ ఉండేది. అన్నయ్య స్పర్శ, అన్నయ్య ప్రార్థన అన్నయ్య ఉనికి అంటే ఆమెతో పాటు తోబుట్టువులైన నేను, కృప చెల్లి పుట్ని, సుస్సీ చెల్లి, అదే ప్రేమ ఆప్యాయతలను అన్యయ్యతో మరణం వరకు అవిరాముగా అనుభవించి తరించుట దేవుని కృప. వారి భార్య ఎల్వి సేవలో అండగా నుండగా, రెండవ కుమార్తె భర్తగారైన మోజెస్‌గారు గణనీయ సేవలందిచారు. వారి పెద్దకుమార్తె సుజాత, ఆమె భర్త రమేష్‌గారు, రెండవ కుమార్తె శశి ఆమె భర్త, చిన్మమయి సునీత ఆమె భర్త రమేష్ గారు, ప్రార్థన ద్వారా ప్రేమ పరిచర్య ద్వారా తండ్రికి చేరువయి ఆదరించారు. సంఘస్తులలో యవ్వనస్తులు కొందరు స్వంత బిడ్డలవలె సపర్యలే చేసారు ఎందరో దగ్గర దూరపు బంధువులు దర్శించి అన్నయ్యను సంతోషపెట్టారు.

మా తోబుట్టువులను మంచి సంఘస్తులు, బంధువులు, శ్రోతలు, అభిమానుల అండ ప్రేమ అభినందనలెన్నో అన్నయ్య అందుకున్న ధన్యజీవి. యింతటి ప్రేమ పాత్రుడైన అన్నయ్య పిలుపుకు దూరమయ్యామనే హృదయావేదననూ పుస్తకరూపంలో వ్యక్తపర్చుటకు ప్రభువు సహాయము చేసినందుకై కృతజ్ఞతలతో

సదా మీ సేవలో

సోదరి గ్రేస్ విజయ

# పీటర్ సింగ్ అన్నయ్య ప్రత్యేక వరాల్ని పొందిన ఆత్మీయుడు

ప్రొఫెసర్ ఫ్రాన్సిస్ జేవియర్ అండమాన్స్



నేను పుట్టినప్పటి నుండి పెద్దన్న, చిన్నన్న నాకు తెలుసు, ఒకే కాలేజీలో చదివే వాళ్ళు మాతో ఉండేవారు. చిన్నప్పుడు అన్న నాచేయిపట్టుకొని లయోలా కాలేజ్ సాంవత్సరిక వార్షికోత్సవ ఫంక్షన్‌కు తీసికుని వెళ్ళేవాడు. ఫ్యాన్సి డ్రస్‌లో ఫస్ట్ ప్రైజ్ వచ్చేది. ఒక సారి పాముల వాడి వేషం వేసాడు గుర్తుపట్టలేక పోయాము. నిజమైన పామును అడిగి ఎలా హ్యాండిల్ చేయాలో ఓర్పుతో నేర్చుకున్నారు. పామును మెడలో ధైర్యంగా వేసి తిరుగుట అలవాటు చేసుకోని సర్దాపడేవాడు. కాలేజీలో ఫ్యాన్సీ డ్రస్‌లో పాల్గొని ప్రథమ బహుమతి తీసికోనగా ప్రిన్సిపాల్‌గారు అభినందించారు. మిగిలిన వారంతా భయంతో వణికిపోయారు. మరొకసారి లంబాడీ వేషం వేయగా అందరూ అవాక్కయ్యారు. అరె అచ్చంగా అమ్మాయిలాగా ఉన్నడు సుమా! అన్నారు. అన్నయ్యకు అతని నాన్నగారైన జాన్‌గారి తలాంతు కవిత్వము పద్యాలు వ్రాయుట డ్రాయింగు వ్రేయుట వచ్చాయి. మనిషిని ఎదురు చూస్తూ పటము గీయు నేర్పుగలవాడు. కార్టున్‌లను గీస్తూ పత్రికలకు పంపేవాడు. ఏ వాయిద్యానయినా అవలీలగా వాయించేవాడు. ఈ నేర్పునకు నేర్చుకున్న అనుభవం కావు గాని సృజనాత్మకంగా ప్రభువే ఈ వారాన్ని ప్రసాదించాడు.

అన్నయ్యలిద్దరూ మా యింట్లో, గుణదలలో ఉండేరోజుల్లో మా అమ్మ చాల ప్రేమతో పెద్దోడా, సుద్దమ్మా అని ముద్దుగా పిలిచేది. వారి వివాహాలకు అంతా హాజరయ్యాము, కాలక్రామేణ, పెద్దన్న, చిన్నన్న ఇళ్ళు గుణదలలో నుండుట వల్లవారి తల్లిదండ్రులు అవనిగడ్డ నుండి వచ్చేసి గుణదలలో అంతంవరకు జీవించుటను బట్టి వారి కుటుంబీకులలో అతి సన్నిహిత సాంగత్యంతో అప్యాయతలను పంచుకొన్నాము. స్నేహితులను ఇష్టము లేకపోతే మార్చుకోగలము గానీ, దేవుడిచ్చిన బిడ్డలను బంధువులను మార్పు చేసికోలేమనే సత్యం గొప్పది. మా జీవితంలో అమ్మ అకాలమరణం మమ్ములను చాల దుఃఖపర్చగా వీరంతా చాల అదరించి ప్రేమించారు. పెద్దన్నయ్య వదిన ఆప్యాయత మమ్ము నిలబెట్టి ధైర్యపర్చింది. అన్నయ్య ఎన్నో ప్రమాదాల నెదుర్కున్నాడు. దేవుడు అన్నిటి నుండి సంరక్షించారు.

అన్నయ్యకు శారీరక మానసిక బాధలను ఒత్తిళ్ళను భరించే పెద్ద హృదయముంది. ఎన్నడూ తన భాదలను తల్లిదండ్రులకుగానీ తోబుట్టువులకు గానీ తెలుపుకో లేదు. ఎప్పుడూ సర్ధాగా నవ్వుతూ ఎవరికీ సహాయం చేయుటకైనా సంసిద్ధంగా నుండేవాడు. ఆ మంచి మనస్సుకు తగిన భార్య గుణవతి, సహన శీలిగా యిచ్చిన భక్తి, స్ఫూర్తితోనే షాలెం మినిస్ట్రీస్ ఆరంభించాడు. శాంతి నిలయమనే అర్ధము అన్నయ్య చివరి దశలో శారీరకంగా చాల బాధపడ్డాడు. అందరీని గుర్తించాడు. ప్రేమ అందుకోగల్గాడు. ఎక్కువగా ప్రేమించిన సంఘస్తులే స్వంతవార్ని మరపిస్తూ పోటీలు పడి ఆస్పత్రిలో సకల సహాకారాన్ని అందించేవాడు. అన్నయ్య ప్రేమ ఫలించి తిరిగి తాను పొందిన ప్రేమను బట్టి అందరూ ఆనందించారు.

ప్రభువు దయలో అన్నయ్య  మేనమామ జీవానందం గారి పెద్దకుమార్తె జోయ్ నా భార్య ఇద్దరమూ బంధుప్రీతితో అతి సన్నిహితులుగా నిలచే భాగ్యం కల్గింది. పెద్దన్నయ్య అందరి హృదయాల్లో నిలిచిపోయారు. ఒకరకంగా మరణమువల్ల భయంకర శారీరక బాధలు విరమించుకొని విముక్తికాగా, నిత్య విశ్రాంతి పొందారని అందరము నెమ్మది  పొందాము.

అన్నయ్య స్వరం అతి గంభీరమై వింత అప్యాయత పలుకుతుంది. నావలె ప్రతి బంధువునకు బోలెడు మధుర జ్ఞాపకాలున్నాయి. తీపి తిన్న మూగవాడు రుచి ఎరిగినను చెప్పలేడు. అందరూ ప్రేమగల వారేగానీ ప్రేమవ్యక్తం చేయలేకపోవచ్చు. నేను ఈ రీతిగా వ్రాయగల అవగాహన దేవుడే నాకిచ్చారని ఎంతో ఆనందిస్తూ కృతజ్ఞత కల్గియున్నాను.

వసంతక్క మాకు దూరమయిన బాధ తీరకముందే పీటర్ సింగ్ అన్నయ్య కూడా పరలోకం చేరుటనుబట్టి పోయిన వారంతా మంచివాళ్ళు ఉన్నవాళ్ళమంతా పోయిన నాతల్లిదండ్రులు వారి తల్లిదండ్రులు అంతా తీపిగుర్తులుగా మిగిలారు. నేను అన్నయ్య లోటును ఎంతో భారంతో భరిస్తూ తోబుట్టువులైన చిన్నన్న సుధాకర్‌గారు విజ్జక్క, పుట్ని అక్క, దేవానంద్ అన్న, సుస్సీ అక్క, వంసతక్క కుటుంబీకులు వీరంతా దుఃఖతులైన వారే గనుక ప్రభువే వారి కన్నీరు తుడిచి ఆదరించాలని మనస్పూరా కోరుకుంటూ దేవుని ప్రార్థిస్తూన్నాను. అన్నయ్యవంటి మంచి ప్రతిభగల వ్యక్తిని గూర్చినా ప్రేమను వ్యక్తంచేయగల్గుట నా ధన్యత.

## శ్రీ గంటా సుధాకర్ గారి కుమారుడు గంటా ప్రసన్నకుమార్ గారి



## ప్రశంసలు



ముఖ్యంగా విడిచి వెళ్ళిన భార్య ఎల్విగారు, అన్నయ్య ముద్దుబిడ్డలైన సుజాత, శశి, సునీత కుటుంబాలకు నిండైన మెండైన ఆదరణ దేవుడివ్వాలని కోరుతూ వారిని దేవుడు దీవించాలి. ఆమెన్.

శ్రీ పిటర్ సింగ్ గారి తమ్ముడు గంటా సుధాకర్గారు మోకానికల్ ఇంజనీరుగా రిటైర్డ్ అయ్యారు. బిడ్డలతో ప్రసన్నకుమార్ ఇంజనీరుగా అమెరికాలో స్థిరపడ్డాడు. పెదనాన్నగారిని అతి సన్నిహితంగా గమనించి, వారినాన్నగారికి అన్నయ్య పట్ల అనురాగ ఆప్యాయతలను సరిగా అవగాహన చేసికోగల గొప్ప తనయుడిగా గుర్తిస్తాము పెదనాన్న మరణమును బట్టి అమెరికా నుండి వ్రాసిన ఈ-మెయిల్ ఉత్తరము గంటా పరివారానికి గొప్ప ఆదరణ ఊరట కల్గించింది. యేసును వర్ణించగల గ్రుడ్డివారి వలె ప్రతివ్యక్తి విభిన్న కోణాలలో పీటర్సింగ్గారి గొప్ప మనస్సును దైవభక్తిని, సేవాదృష్టి వాని సహనాన్ని వర్ణించుట అపురూప అనుభవము.

శ్రీ గంటా ప్రసన్నకుమార్గారు తెల్పిన భావాల సంపుటి పెదనాన్న గారైన గంటా పీటర్సింగ్గారు, మానాన్న గారైన గంటా సుధాకర్గారి జీవితాలు గమనిస్తే గంటావారికి కోపమెక్కువ ఆవేశంగా మాట్లాడే అలవాటుంది. గతంలో మేము సికింద్రాబాద్లో సెబాస్టియన్ వీధిలో నివసించు రోజుల్లో అంకుల్ పీటర్ సింగ్గారు తరుచుగా మా ఇంటికి వచ్చేవారు. ఆయన విరామసమయంలో తనకు వచ్చిన అనేక వాయిద్యాలలో ఏదో ఒకటి వాయిస్తూ ఆనందంగా గడిపేవారు. మాకు సమీపంలో ఒక స్టూడియో ఉండేది. చుట్టుప్రక్కల వారంతా ఆయన సందేశానికి ముగ్దులయ్యేవారు.

అరోజుల్లో అమ్మ డాక్టరుగా ఈడేన్ ప్రాంతంలో ఉద్యోగంలో నుండగా నాన్నగారితో మేమువుంటూ, టీ చేయుట గ్రుడ్లు ఆమ్లేట్ చేయుట నేర్చుకున్నాను.

ఒక రోజు చాల చిరాకు కల్గింది. నాకోపం చూస్తూ పీటర్ సింగ్ అంకుల్ చాలా బిగ్గరగా నవ్వాడు. "అరె సుధా, వీడు మనవాడేరా అన్నాడు. నీ అవతారమె వీడికి వచ్చింది. ముఖ్యంగా నీ కోపం!" ఆయన అంత ఆహ్లాదంగా ముద్దుగా నన్ను విమర్శించుటను బట్టి నా కోపం పూర్తిగా చల్లారిపోగా, నేనూ నవ్వుతో ఏకీభవించాను. నీ దృక్పథంలో అయన చాల గొప్ప ప్రతిభగల గాయకుడు మ్యూజిషియన్ అంతేకాదు. ఏ వాహనమైనా అవలీలగా నడిపేనేర్పు ఉంది. వ్యాన్లు ట్రక్కులు, లారీలు, జీపులు, మెటాడోర్లు నడుపగలడు.

మారుతీ చిన్నబండి నడిపించుటకు చిరాకుపడేవాడు. ఆయన వాయించలేని వాయిద్యమే లేదు. ఫ్లూటు అకార్డియన్, హారివోనియమ్, తభల వన్నీ వాయిస్తున్నప్పుడు మా ఇంటి పరిసరాల్లో నున్నవారి ఆనందం గమనించి నేను చాల గర్వపడేవాడిని 12 అంగుళాల సైజులో క్యాషియో ఉండేది. దానిపై వాయిస్తూ చాల పాటలు రచించి స్వరకల్పన చేయుట విశేషము. నాకు వాయించాలని అభిలాష కల్గినప్పుడు వెంటనే తన వాయిధ్యాన్ని నాకిచ్చేసి ఆనందించేవాడు. ఏమాత్రము విసుకుదల లేని సాత్వీకుడు, మా నానమ్మ ఆయనకు విభిన్నమైన మనస్సుతో మిలటరీ క్రమశిక్షణ మా పట్ల చూపేది. సెలవులలో ఆమెను దర్శించిన మా చిన్నవారమంతా మా బాల్య జ్ఞాపకాల్లో పాలు, పెరుగు సమృద్ధిగా నుండగా రకరకాల పిండివంటలు అవిరామంగా చేసి మాకందించేది ఉదయాన్నే కుటుంబ ప్రార్థనకై ఆమెపాటలే మేల్కొలుపుగా నుండేవి.

ఆమె నేర్పిన పాఠాలన్నీ మా నాన్న పాడుతూ ఆనందిస్తారు. "దేవా నా దేవుడవు నీవే, వేకువనె వెదకెద నిన్నూ నా ప్రియుడా యేసురాజా! అర్పింతునూ నా హృదయార్పణా!!" దేవా వెంబడించెదనీ నామమున్ జీవితేశ్వరనా జీవితాశ నీవె నా భాగ్యమా యేసువా.. వీరి కుటుంబమంతా యిష్టపడేపాట నిశీధరాతిరి అయ్యేనా నీలిమబ్బులు రీతి అయ్యేనా...

పరులెవ్వరు సహాయము చేయనపుడూ ఒంటరినై పరనిందల పాల్పడిన పుడూ... ప్రేమించు ప్రేమ ద్వేషించునపుడు ఏమో నాపై నీకెట్టి కనికరమెమో తలచిపిలువంగానే పలికావు, నను చూడవస్తావు నా యేసునాదా... ఈ పాటలు

అర్థవంతంగా ఉండేవి. మా నానమ్మ క్రమశిక్షణతో సమయపాలన నన్ను ఆశ్యర్యపర్చేది. అందరూ సమయానికి బ్రేక్‌ఫాస్ట్ మధ్యాహ్నం రాత్రి భోజనాలు తగిన సమయంలోనే తీసికోవాలి ఇక నాకు టి.వి ప్రబావం ఎక్కువగా నుంటూ స్టార్ ట్రిక్ వంటి సిరియల్స్ చూచేవాడిని పీటర్ సింగ్ అంకుల్ ప్రార్ధన ద్వారా దయ్యాల విడుదల చేయుట నాకు ఆశ్యర్యం కల్గించేది.

అప్పట్లో మతపరంగా నాకంత అవగాహన లేనప్పుడు నా సంశయాలను గమనించి నాతో తమ్ముడు సురేష్‌తో ముచ్చటించాడు. నా పరిస్థితికన్నా సురేష్‌తో గొప్ప మార్పుకల్గింది. భక్తి ప్రభావం తాకింది. సి.ఎమ్.సిలో డాక్టరు కోర్సులో చేరాడు. బైబీలు చదివి ప్రార్థించి భక్తితో ప్రవర్తిస్తూ మంచి విశ్వాసిగా నన్ను సురేష్‌ను బట్టి ఆశ్చర్యపడ్డాను. ఆయన అభిప్రాయాలన్నీ నాకు బాగా నచ్చేవి. చాల న్యాయబద్ధంగా అనుసరణీయంగా మాట్లాడేవాడు. నా పెండ్లి సమయంలో చాల ప్రేమ చూపాడు మంచి పాటపాడి అందరినీ ఆనందింపజేసిన రచన చేశాడు.

పీటర్‌సింగ్ అంకుల్ ప్రత్యేక తలాంతులనుబట్టి, ఆయన ప్రేమగల స్వభావము, సహనము, క్షమ, ఓర్పు, పట్టుదల నాలో చాల ప్రభావాన్ని కల్గించింది. ఆయనను చాల అభినందిస్తాను. తన జీవితంలో ఎన్నో అవమానాలు నవ్వుతూ సహించేవాడు. క్రీస్తు యేసుకు కల్గిన ఈ మనస్సు ఆయనలో నేను చూడగల్గాను. నా తండ్రి గంటా సుధాకర్‌గారు చాలా ఆప్యాయంగా “ఓరేయ్ అన్నయ్యా అనేవాడు. వారి వయస్సు తేడా కేవలము, ఒక్క సంవత్సరమే మార్చి5, 1938వ సంవత్సరంలో పీటర్ సింగ్ అన్నయ్య జన్మించారు. 74 సుధీర్ఘ సంవత్సారాలు జీవించి గణనీయ సేవలందించి సమాజంలో ప్రత్యేక గౌరవాన్ని గుర్తింపును క్రీస్తు సేవలో పొందాడు.

మానాన్న చాల సన్నిహింతంగా వుండి చాల కబుర్లు పంచుకొనేవారు. కొన్ని అభిప్రాయ భేధాలు ఎవరింటిలోనైనా తప్పదు గాని అన్ని సమర్థించుకొని తేడాలేక అన్యోన్యతకు అంతరాయం కల్గించని రీతిగా వీరి అనుబంధము నిలిచింది. అనేక గంటలు ఫోనులో బైబీలు ధ్యానాలు చేసేవారు. “అరె సుధా, నీవు చెప్పిన ప్రసంగాలను సువార్త టి.వి.లో చెప్పడానికి సరియైన మేత దొరికింది రా..” అని ప్రశంసించేవాడు.

మా నాన్న విదేశీ పర్యటనలో యిష్టపడిన అంశమేమనగా మంచి పుస్తకాలు వెదకి కొనుక్కోనేవాడు. వాళ్ళ అన్నయ్య ఏ రకం పుస్తకాలు యిష్టపడేవాడో గమనించుకోని కొనుట సరిపాటి ఎప్పుడైనా వారిద్దరి సంభాషణలు సన్నిహితంగా వింటే, వారి వయస్సులు మరిచి పసిప్లిలల వలె జోకులు, నవ్వులు విన్నప్పుడు వీరి శరీరాలకు వృద్దాప్యం వచ్చింది గానీ వీరి మనస్సులు యవ్వనంలో ఉజ్జీవంతో ఆహ్లాదకకరంగా సంభాషణలు సాగుట నేనెన్నడూ మరువలేను. నా దగ్గరకు వచ్చి అమెరికాలో నున్ననూ తరచుగా అన్నయ్య క్షేమాన్ని సేవా వివరాలన్నీ తెలుసుకొనుటలో శ్రద్ధ పాటించేవారు అనారోగ్యంతో బాధపడ్తున్నా అన్నయ్యను చూడడానికి చాలా బాధపడి దుఃఖంచే మా నాన్న ప్రేమ గమనించేవాడిని. మానాన్న విజ్ఞాపన ప్రార్ధనలకై దినకరన్ గార్కి గైడ్ పోస్టుద్వారా వారికి అన్నయ్యకై స్వస్థతా ప్రార్థనలనెన్నో చేయించారు. మానాన్న ఎప్పుడూ అన్నయ్య కొరకు మంచి బట్టలు, పుస్తకాలు యిస్తూ సంతోషపెట్టేవారు మరణము ఎదుర్కున్న పెద్దన్న వార్తాతో చాల కృంగిపోయిన మానాన్న సమాధి క్రమం చూడడానికి చాల భయపడ్డారు. ఆ దుఃఖ భారం మోయలేని దూరంగా నిలిచి వివరాలన్ని విని ఆదరణ పొందారు. ఏ రీతిగా గడిపినా, వారి హృదయాలు కలిసిపోయి గొప్పగా క్రీస్తును ప్రేమించి, వాక్య ద్యానంతో పరమానందభరితులుగా కాలన్ని గడిపిన అనుభవం గూర్చి నేను ధృడంగా సాక్షి మివ్వగలను మరపురాని మమతల మూర్తి గంటావారి పెన్నిధి, యుద్దరధము గుఋముగా నున్న పీటర్ సింగ్ అంకుల్ ప్రత్యేక కళాత్మక తాలంతులు, ఆయన పాటలు భావగర్భితమై లోతైన ఆత్మీయుతతో ప్రతి హృదయ తంతృలను తాకి వింతగానాలందిస్తాయి. గంటావారి వరపుత్రుడు చిరస్మరణీయుడైన ధన్యజీవి గొప్ప దైవజనుడు ఆయనికిదే మాకుంటబ అశ్రుతాంజలి.

# శ్రీ గంటా దేవానంద్‌బాబు సమీక్ష



గంటా జానుగారి కుమారులలో ప్రథముడు పీటర్ సింగ్ గారి చివరి తమ్ముడు గంటా దేవానంద్‌బాబు మస్కట్‌లో కుటుంబంతో 25 సంవత్సరాలు దైవసేవ చేసి నేడు దుబాయిలో స్థిరపడ్డారు. విదేశాలలో సేవచేస్తూ స్వదేశంలో అన్నయ్య సేవను ప్రోత్సహిస్తూ పాస్టర్ల సదస్సులను నిర్వహిస్తూ ఉచితంగా జారెడు కుర్చీలు కొన్ని కంపూట్యర్లు, బైబిళ్ళు విలువైన పుస్తకాలు పీటర్ సింగ్ గారి పాస్టర్లు కందించుటలో ఆనందించేవాడు.

**ఆయన ఆఖరిరోజుల్లో తరుచుగా ఫోను ద్వారా ఆప్యాయత పంచుతూ కొన్నిసార్లు స్వయంగా విచ్చేసి అపారప్రేమను కనపర్చాడు. పీటర్ సింగ్ అంతిమ యాత్ర గూర్చిన సమీక్ష ఇ-మెయిల్ వివరణ..**

గంటా వంశానికే ఘనకీర్తి తెచ్చిన పీటర్ సింగ్ అన్నయ్య సువార్త టి.వీ. కల్వరీ టి.వీ ద్వారా 500 పైగా వ్రాసిన గీతాల ద్వారా అనేక ప్రాంతాలలో అన్నయ్య భావాలు అందుకొని ఆత్మీయమేలులు పొందారు. అంత ఘనమైన దైవసేవ చేసినందున స్వకీయులంతా గర్వించి దేవుని స్తుతించి ఘనపర్చారు. అమ్మా గంటా సంతోషమ్మగారి ప్రథము ఫలాన్ని దేవుని సేవకై సమర్పించగా ఆలస్యంగా తన రక్షణ స్వీకరించి రెట్టింపు వేగంతో, అవిరామంగా, అలుపెరుగని ప్రయాణాలు చేస్తూ గ్రామ, గ్రామాల్లో గొప్ప ఉజ్జీవాన్ని రగిలించి చిరస్మరణీయుడయ్యాడు.

తనదంటూ స్వంత సంస్థను తనకోరిక మేరకు సంతృప్తిలో యితరులపై ఆధారపడక భార్య ఎల్వి ఫిన్‌లాండ్ స్వకీయులు ప్రేమ కానుకలతో గొప్ప సామ్రాజ్యాన్ని సంపాదించి, మంచి సంఘము నిర్మించుకోని, అనాధలకు 60 మందికి ఆశ్రయ మిచ్చి విద్యనిచ్చి, అనేకులకు ఉపాధికల్గించి, అనేక గ్రామాల్లో పాస్టర్లను నియమించి పర్యవేక్షణ చేస్తూ దైవసేవ నిరవధికంగా నెరవేర్చిన ధన్యజీవి స్వంతవారి ప్రమేయం లేకుండా కనీసము ఒక సంవత్సరము ఆస్పత్రి పాలైనపుడు సపరిచర్య చేయుటకు ఎంతో ఆసక్తిచూపుట ఆశ్చర్యం కల్గించింది. అంతటి గొప్ప ప్రేమను సంపాదించు కోగల్గారు.

అన్నయ్య మరణ సమయంలో అంత్యక్రియలకై దూరప్రాంతాల నుండి సువార్త కల్వరి టి.వి.ప్రేక్షకులు విచ్చేసి ప్రగాఢ సంతాపాన్ని తెల్పారు. వారి అజేయమైన ప్రేమ అద్భుతంగా నిలిచింది. పీటర్ సింగ్ అన్నయ్య భార్య ఎల్వి దుఃఖసాగరంలో మునిగిపోయారు. తేలిగ్గా తేరుకో కల్గింది. మరణానుభవాన్ని జీర్ణించుకోవడానికి కొంతకాలం పట్టింది. ఎన్నో దర్శనాలు ప్రవచనాలు, ఈ భ్రమలో పడిపోయి, బ్రతుకుతాడని చాల ఆశపడ్డాననియు చివరకు ఈ పరిస్థితిచూస్తూ "ప్రభూ, నీ చిత్తమె సిద్ధించుగాకని" ఒప్పుకోక తప్పులేదని తెల్పింది. ఈ బాధ్యతలన్నీ సమర్థవంతంగా నిర్వహించాలంటే చాల గుండె నిబ్బరం కావాలి. ఎల్వి వదినగారు కొంతకాలం ఆమె స్వదేశం వెళ్ళి, తిరిగి బాధ్యతలు స్వీకరించారు.

అన్నయ్య సమాధి చుట్టూ అసంఖ్యాకమైన ప్రజలు చేరారు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అనేకులు వారి అనుభవసాక్షులను విరామం లేకుండా చెప్పుటను బట్టి ఎందరో హృదయాలను రంజింపజేసిన అన్నయ్య నిస్వార్థసేవా ఫలితముగా గ్రహించాము. అన్నయ్య వ్రాసిన పాటలతో ఆ స్థలమంతా మారు మ్రోగింది. విజ్జక్క అమెరికాలో ఉండుటను బట్టి ఈ-మెయిల్, ఫోను ద్వారా తన దుఃఖ భారాన్ని పంచుకొన్నది. అన్నయ్య సరిగ్గా కొన్ని నెలలు క్రితము సమాధుల స్థలంలో నున్న తన భార్య, చెల్లి నిర్మల, అమ్మ, నాన్నల సమాధి వద్ద తనకు అంత్యక్రియలు జరగాలని సన్నిహితులతో తెల్పాడట. ఆ మాటను గౌరవించి ప్రత్యేక అనుమతి పొంది భార్య దగ్గర సమాధి చేరి చేరువయ్యాడు.

అన్నయ్య వ్రాసిన పాటలతో గొప్ప గుర్తింపు పొందిన పరలోక ధ్యానాలు గల పాట తనే వర్తించిందని ఎంతో ఆశ్చర్యపడ్డాము. శృంగార నగరమదీ, నాఆత్మ చూచుచున్నది. అందాల నగరి నాకు ఉన్నది. అంతముకాదు సమాధి. కన్నీరేలేవు, కష్టాలే లేవు ఆనందగాన తరంగములే నా యేసుకే స్తుతి హారతులు ప్రతిమాటలో నిరీక్షణ కృతజ్ఞత ఆరాధన దాగిన పాటలు వ్రాయగల్గిన ప్రతిభ, ప్రజ్ఞ తలాంతులన్నీ ప్రభువే ప్రేమించి ఆరాధించారు నాన్న బంధువులంతా ఆయా ప్రాంతాల్లో, దావులూరు నుండి అన్నయ్యను ప్రేమించి బలహీనతలో పలుకరించారు. అంత్యక్రియల్లో పాల్గోని వారి ఆప్యాయత కనపర్చారు.

అంత్యక్రియలకు దూరప్రాంతాల నుండి  దైవజనులు సజ్జాబర్నబాస్‌గారు బండి ఐజక్‌గారు పలువురు దైవభక్తులు వివిధప్రాంతంలో పాస్టర్లు సంఘస్తులు స్వకీయులంతా ఘనంగా నివాలర్పించారు. అన్నయ్య సేవను కొనియాడి దేవుని మహిమ పర్చారు. క్రీస్తు పునరుద్దానం జీవం నేనే అన్నారు, ఇహలోక శ్రమలిక చాలును అని తలంచి తన కౌగిలిలో చేర్చుకోనుటకై ప్రభువు ప్రేమతో  తన సన్నిథికి పిలిచారు.

అమ్మ, నాన్న, వదిన చెల్లి నిర్మల సమాధులతో పాటు అన్నయ్య సమాధి నిలిచింది. అన్నయ్య గృహంలో వదిన ప్రేమతో నిర్వహించిన ఇ.జి.ఎఫ్.ఇ.యు మీటింగులలో ఆత్మీయంగా బలపడిన నేటి గొప్ప దైవసేవకులు విల్సన్, ప్రశాంత్, ప్రసన్న, జోబ్, సత్యరాజు గార్లు కన్నీటి విడ్కోలు తెలిపారు. చివరకు గంటావారి గౌరవాన్ని నిలిపిన అన్న ధన్యజీవి. పెద్దన్నయ్య సేవకు కుడి భుజంగా నిలిచి ప్రతి అవసరాన్ని కనిపెట్టి చూచుకున్న రెండవ అల్లుడు శశి భర్త మోజెస్‌గారు ప్రతి కార్యక్రమాన్ని  చాల క్రమంగా ఘనంగా నిర్వహించుటకు మొదటి అల్లుడుగారైన సుజాత భర్త రమేష్‌గారు చిన్న కుమార్తె సునీత ఆమెభర్తగారు రమేష్‌గార్లు చాల శ్రద్ధతో ప్రేమతో అతి ఘనంగా అంత్యక్రియలు నిర్వహించుటలో సహకార మందించారు. షాలో సంఘంలో యువకుల సేవలు ప్రశంసీయులు.

చెల్లి కృప (పుట్ని) హైదరాబాదులో అన్నయ్య ఆస్పత్రిలో నుండగా తరుచుగా వెళ్ళి ఆహారమందించి తన ప్రేమను వెల్లడి చేయగా, సుదీర్ఘ ప్రాంతమైన ముంబాయి నుండి సుస్సీ విచ్చేసి అంతము వరకు ప్రేమ కనపర్చింది. సుధన్నయ్య వదిన వేణీగార్లు అతి శ్రద్ధతో డాక్టర్లను సంప్రదిస్తూ అన్నయ్యను పలుకరిస్తూ ప్రేమతో ఆదరించారు. ప్రతి ఒక్కరూ తమవంతు అప్యాయత నందించినా ఆనందంగా పరము చేరిన అన్నయ్య గొప్ప విశ్వాసధీరుడు. ధన్యజీవి అభనందనీయుడు, ఆయన జీవితం ద్వారా దేవుని ఘనపర్చారు.  ఆయనకే మహిమ.

ఆమెన్ హల్లెలూయ

## శ్రీ గంటా పీటర్ సింగ్‌గారు - షాలోం మినిస్ట్రీస్ వివరాలు



వీరి అనుభావాలు చరిత్ర ఆశయాలు వెబ్‌సైట్ ద్వారా చూడగలము. www.shalominfo.org.in శ్రీ గంటా పీటర్ సింగ్ గారు రక్షణలో స్థిరతకల్గి ప్రభువు ఇచ్చిన నడిపింపు దర్శనంలో 1994లో దైవరాజ్యస్థాపనకై సువార్త ప్రచురించు నిమిత్తము షాలోం మినిస్ట్రీస్ అనే పేరున చిన్న సంస్థను స్థాపించారు. ఇది ప్రొటస్టంటు ఆశయాలతో స్వచ్ఛందంగా సనాతానచారలకతీతంగా క్రైస్తవులు మరియు క్రైస్తవేత్తరుల ఆత్మీయ మేలుకై సువార్త నందించు గొప్ప ఆశయాలతో ఆరంభమైంది. ఒకటిన్నర లక్షలపై జనాభాగల విజయవాడ ఆయా ప్రాంతాలనుండి ప్రజలు ఆరాధనలో పాల్గొంటారు.

అంత ఆయన రచించిన పాటలు పాడుతూ ఆరాధించుటలో ఆనందిస్తారు. యాదవ వీదిలో 500 మంది సంఘుసభ్యులతో గృహ కూడికలు, ఉపవాసన ప్రార్ధనలు ఆదివార సంఘూరాధనలు, బేతేనీ చిల్డ్రన్ హోమ్‌లో 60 మంది ఆనాధల పోషణతో పాటు స్కూలు నిర్వహణ ఆరంభించారు. క్రీస్తు ప్రేమ క్రియారూపంగా ప్రదర్శించే అవకాశమున్న మంచి సంస్థగా పేరుపొందింది. చీకటిలో చిరు దీపంగా ప్రకాశించే విశ్వాసులుగా జీవించాలి. పేదవారికి సహాయపడాలి. క్రీస్తు ప్రేమ ప్రదర్శించాలి. సువార్త నందించుటలో అత్యంత ఆసక్తి కనపర్చు భారము కల్గి ఉండాలి. మనము అనుభవిస్తున్న క్రీస్తు ప్రేమ అందరూ రుచిచూచి తెలిసికోవాలి.

సాంఘికంగా స్వచ్ఛంద సేవల కార్యక్రమాలు నిర్వహించబడుట అనేకులకు ఉపయోగకరంగా ఆశీర్వాదకరంగా రూపొందించబడుట ప్రభువు ప్రత్యేక దీవెన శాంతి దర్శన్ పేరున పేదవారికి ఋణాలందించుట, సైకిల్, రిక్షాలు సమకూర్చుట ప్రతివక్కరు స్వయం పోషణ ఉపాధి కల్గునట్లు ప్రోత్సాహాన్ని పొంది దేవుని ఘనపర్చుచున్నారు. గంటా పీటరు సింగ్ గారు పేదల పాలిట మంచి క్రైస్త విశ్వాసి దైవజనుడని సేవాభారం కల్గిన వాడని పేరుపొందాడు. దావులూరులో గంటా వంశస్తులకు సహాయం చేయదలచి

# శ్రీ పీటరు సింగ్‌గారి గీతాలలో రమ్యమైన మధురభావాలు

పీటర్ సింగ్‌గారి సున్నితభావాలు పాటలలో వ్యక్తీకరించేవారు. బాలబాలికలలో దైవప్రీతిని పెంపొందించే తీవ్రప్రయత్నంలో పాటలలో ఓ చిన్నారి ఓ పాపాయి, చక్కని కథ వింటావా, ఓ కమ్మని కథ వింటావా?

కుహు కుహుయని కోయిలలు – కువకువలాడే గువ్వలు – కిచకిచలాడే కోతులు – గర్జించే సింహాలు – ఎక్కడివో తెలుసా? అవి ఎవ్వరు చేసారో తెలుసా? మాటతోడ దేవుడు వాటిని చేసెను మనకోసం. – ఆ దేవుడు బాలయేసుగా – దిగివచ్చెను మనకోసం – క్రీస్తురాకడ స్పష్టంగా చిన్నమాటలతో తెల్పారు.

చెట్టుమీద పక్షులు పాడుచుండగా అందమైన పూవులు సువాసనివ్వగా ఓ తమ్ముడా, చెల్లెలా మనము పాడుదాం. నీవు ప్రభువు కోసమే జీవించాలి సుమా. యీ భావాన్ని చక్కని పాటరూపంలో మలిచాడు. చిన్ని చిన్నారి పిచ్చుకా నీ కంటి మెరుపు ఎవరి కోసమే, నీ కూత మధురమెవరి కోసము? రేపటి కోసం దిగులు లేదు. చింతలేదు. ప్రక్కవారిలో పోట్లాడలేదు. బుద్ధిలేని మాకు నీవు మార్గం చూపిస్తావు.

అవును పిచ్చుక, అందాల పిచ్చుకా నీ బ్రతుకంతా యేసుకొరకే మాదు బ్రతుకు మార్చుకొనుటకే ఈ పదాల్లో పరోక్షంగా పవిత్ర జీవితం జీవించాలనే క్రీస్తు సందేశముంది. చిన్నిపాప కళ్ళల్లోన మిలమిలలెక్కడివి? చంటిపాప బోసినవ్వులు మూటలెక్కడివి? అమ్మ గోరుముద్దలు – పసిపాపల ముద్దులు ప్రేమానురాగాలు యేసయ్య దీవెనయా – దయతో మనకిచ్చాడేసయ్యా – స్తుతించరావయ్యా సృష్టిలో చూచాను ఆ దేవుని ప్రేమ హస్తము, సిలువలో చూచాను. ఆ దేవుని కరుణా హృదయము సైతాను కాడి క్రింద నేను కృంగిపోయాను. చావు గోతి నండి నన్ను లేవనెత్తినవాడు క్రీస్తే.



క్రుంగిన వేళల్లో దొంగతావుల్లో నా మొరవిన్నాడని కంటిపాపగా కాచేవాడని చీకటి లోయల్లో కాంతిరేఖ క్రీస్తే భారమంతా తీసి విశ్రాంతి నిచ్చేవాడు. నీకు చాలినవాడు, నిన్ను పోలినవాడు లేడని క్రీస్తును వర్ణించాడు. లోకభోగాలు వీడ జాలవా సైతాను బంధకములో సంతసింతువా, యేసయ్యా సహనము తోడ చెలగాటమా, ఈనాడె రక్షణ దినము అని గ్రహియించుమా? యిదే రక్షణ దినమని తెల్పుచూ నీ జీవితంలో గమ్యంబు ఏది? ఒకసారి యోచించవా? ఈనాడె నీవు ప్రభు యేసు కొరకు, నీ హృదయ మర్పించవా? చివరిగా ఈ చోటునుండి ప్రభు యేసులేక పోబోకుమా సోదరీ పాట ఎందరినో కదిలించి రక్షణ తెచ్చింది.

పాటలలో సువార్త సందేశాలు సవాళ్ళు నిండియుండేవి. యుద్ధభూమి యందు నీవు నిద్రపోదువా? పోరాటమందు వెనుక తిరిగిపోదువా? సాగిపోవు సైనికుడా ఆగిపోదువా? నీ పరుగు పందెమందు గురిని చూడవా?బహుమానమునందుటకై యేసుదరిని చేరవా? భావమైన క్రీస్తు సేవ విడిచిపోదువా? కొన్ని ఆత్మలైన క్రీస్తు కడకు చేర్చవా? అంతేకాదు నశియించు ఆత్మలెన్నియో. చేజారి పోవుచుండగా పరితాపమొందినేసు ప్రియమార నిన్ను పిలువ పరికించుమయ్యా సోదరా ఈ లోకభోగము నీకేల సోదరా, నీ పరుగు పందెమందు గురి యేసుడేకదా, ప్రభుయేసు నందు శక్తినొంది సాగుటేకదా, ప్రియ యేసు కోరెను నీదరికి చేరెను. ఆయన సన్నిధి కోరాలని తెల్పేవాడు.

పీటర్‌సింగ్ గారి సందేశాలలో రాకడదినాల్లో సిద్ధపాటు స్పష్టంగా కన్పించేది. సూటైన సువార్త సందేశమున్న గొప్ప సవాలు కూడిన పాట రాకడ సమయములో కడ బూర శబ్దంలో యేసును చేరుకొనే విశ్వాసం నీకుందా? ఎదురేగే రక్షణ ఉందా? లోక ఆశలపై విజయముందా? ఏకాంత ప్రార్థనుందా? దీనమనస్సుందా? వాక్యంపై ఆకలి ఉందా? శ్రమలో సహనముందా? స్తుతించే నాలుక ఉందా? ఆత్మల భారముందా? కన్నీటి ప్రార్థన స్తుతియగ ముందా? యీ పాటలే కాదు. పల్లెటూరి యాసతోసూడరా సిన్నోడ ఏడబోతున్నావు సిన్నోడా, మాట వినిపోదుగానీ పోరగాడ, నీవు కూడ రారా యేసుమంచి మాటలు వినుకోరా, యేసును వెంబడించరా సిన్న పిల్లలందరికి కూటాల సందడి, నీవు కూడ చేరుకోర పిల్లగాడ, యేసయ సుద్దులు – యేసయ్య బుద్ధులు నేర్చుకోరా! యేసుతోడ నడుస్తూ వుంటే ఎంతో ఎంతో మజ మజా, యేసే మంచి నేస్తంరా, యేసే మోక్షమార్గంరో, యేసు నీకు లేకుంటే, బ్రతుకంతా గడబిడరా గుండె చప్పుడు ఆగిపోతే మండే అగ్ని గుండమురా! యిదే హెచ్చరికలు కన్పిస్తాయి.

పల్లెటూరు ప్రజలకు హృదయాలకు తాకేరీతిగా కొన్నిపాటలు ఉజ్జీవాన్ని కల్గించేరీతిగా వ్రాసాడు. ఓరన్నా మీటింగు పెట్టారో ఓరన్నా, మైకులే మోగినాయిరో

ఓరన్నా, యేసు బాబు ఊసులేనురో ఓరన్నా, ఊరంతా మోతెత్తెరో ఓరన్నా, ఏడవిన్న యేసు పాటలే ఓరన్నా, ఊరంతా ఏడ చూసినా ఓరన్నా, యేసయ్య నీలిమంటలే ఓరన్నా, ఇంత గొప్ప మంచి బోధలు ఓరన్నా, రేపు నీకు దొరకబోవురో ఓరన్నా, తాగుబోతులొచ్చారో ఓరన్నా, మంచి బుద్ధినిచ్చాడురో ఓరన్నా, సుక్కకూడ ముట్టలేదురో ఓరన్నా, మళ్ళీ సెడ్డదారి పట్టలేదురో అన్నా ఓరన్నా పెద్దన్నా. క్రీస్తును చేరితే బుట్ట మారిపోతుందన్న సందేశముంది.

చిన్న చిన్న ప్రాణులు వాటి తెలివితేటలు చూచి బుద్ధి తెచ్చుకోరా  చీమలను వాటి చురుకు చూడరా వాటి నడక చూచి బుద్ది తెచ్చుకోరా, వాటి బ్రతుకు చూచి మనసు మార్చుకోరా, గోడమీద బల్లి చూడు చిన్నన్నా, చిన్న మిడతలు వాటి ఐకమత్యం చూచి బుద్ధి తెచ్చుకోవాలని హెచ్చరికలు ఎంతో అర్ధవంతమైన విజ్ఞాన యుక్త భావాలు వ్రాసారు.

కీర్తనలు 34:4 నాకు కలిగిన భయములన్నిటిలో నుండి ఆయన నన్ను తప్పించెను."

కన్నతల్లి మరచిన మరువని  మీరు దేవుడే క్రీస్తనే భావాన్ని చాల పాటల్లో పొందుపర్చాడు.

ఓ ప్రేమ స్వరూపా, నా తల్లి మరచినా, నా తండ్రి విడిచినా నను వీడక కాపాడిన ఓ ప్రేమ స్వరూపా అని స్తుతిస్తూ స్తుతిస్తుతి స్తుతి స్తుతి స్తుతికి పాత్రుడా, ప్రతిక్షణం దివిని దూత గళముతో శుద్ధుడు పరిశుద్ధుడని పొగడుచుండగా పాపినైన నన్ను నీవు పట్టుకొన్నావు, అని స్తుతిస్తూ నాకిచ్చిన రక్షణకై ఏమివ్వగలను. నీ రక్తంలో కడిగావు.  నా రక్షణ పాత్రను చేబూని కృతజ్ఞత అర్పిస్తానన్నాడు. విశ్వాసికి ధైర్యం కల్గే పాటలు వ్రాసాడు. ఏ హాని జరుగదు. ఏ కీడు కలుగదు. నీవున్నది యేసుచేతిలో దాచుకొన్నాడు.

వ్యాధి బాధలు, సైతానుశక్తులు యేసుముందుని నిలువజాలవు. అంధకార తావులు వైరిమూకలు కలత పెట్టవు. నిందలైన పలుహింసలైనా క్రీస్తునుండి వేరుచేయవు. గిరులు తరులు కూలినా, ధరణి గతులు మారినా, కీడు నిన్ను కోరి చేరునా. క్రీస్తే నీకోటగా, నాటబడిన తోటగా ఫలియించుము నూరంతలుగా, రాకడ గూర్చిన తలంపులతో చాల పాటలు వ్రాసాడు. నేటితరానికి కావలసిన హెచ్చరికలున్నాయి. నీ రాకడ సూచనలు గమనించుచుంటిమయ్యా, నశించువారి కొరకు భారముతో నుంటినయ్యా కడబూర మ్రోగుచున్న తరుణములో సిద్ధపడిన సంఘమా వేచియుండుమా, కొంతకాలమే శ్రమలు ఓపిక పట్టుమా ఆ చులకన శ్రమలు వైపు చూడబోకుమా, ప్రియుని వీడబోకుమా, అని వ్రాస్తూ, పరదేశినని ఆయన ఎపుడూ గుర్తుంచుకొనేవారు.



పరదేశీ యాత్రికుడా నీ పాపాల బరువేలరా శాంతికి చోటుందిరా విశ్రాంతికి స్థలముందిరా పరలోకదారిని కనరా నీయేసయ్య దరిచేరరా! విసిగి వేసారిన యాత్రికుడా, మాటవుందిరా, మారుమాట ఉందిరా,

నీకోసం చేతులు చాపి యేసయ్య పిలిచాడు చూచావా ఆ గాయాల చేతులు గుర్తించావా, ఆప్రేమమూర్తి దరిచేరుట కాశించు. యీ భావాలే సువార్త.


ఆయన వ్రాసిన 173 పాటలలో ఆయన గమ్యం ఉంది. ప్రకటన 21 : 18


ఆ పట్టణపు ప్రాకారము సూర్యకాంతములతో కట్టబడెను. ఆ పట్టణము స్వచ్ఛమగు స్పటికముతో సమానమైన శుద్ధ సువర్ణముగా నున్నది. బంగారువీధులు రతనాల గుమ్మాలు నా కొరకే వేచియున్నది. గాయాల చేతులు పరలోకదారిలో స్వాగతాలు పలుకుచున్నవి.

కన్నీరు లేని కష్టాలు రాని కానాను దేశం నాది. నా ప్రియుని స్వాస్థ్యము నాది. మరణము నీదు ముల్లెక్కడ? ఎక్కడా నీదు విజయమెక్కడా? నిలవరమగు పురములు లేవు. మనకు ఇక్కడ ఆగదు మన క్రీస్తు రాకడ శ్రీ పీటర్‌సింగ్ గారి రచనా సారాంశము ఆణిముత్యాల సంపద. ఆయన ధన్యజీవి.

ఈ సంస్మరణ భావాలు గంటావారికి శ్రీ పీటరుసింగు గారి సంఘస్తులు, ప్రేమ పంచుకొన్నవారు, స్వకీయులు స్నేహితులు, బంధువులు, వారి అమూల్యమైన సేవానుభవాలు తెలుసుకొని దేవుని స్తుతించి ఘనపర్చి నిత్యజీవానికి వారసులు కావాలని చిరుఆశతో దేవుని ప్రార్థిస్తూ

సదా మీ సేవలో
సోదరి గ్రేస్ విజయ.






*The early BGEA team: (Back) Grady Wilson, Tedd Smith, (Front) George Beverly Shea, Billy, Cliff Barrows*



*Pyongyang, North Korea – Outside the hospital where Ruth's father worked, Billy and Ruth visit with her childhood friends.*



*BGEA Team – Standing: Grady Wilson, T.W. Wilson, Cliff Barrows, Billy Graham, George Beverly Shea, Leighton Ford Seated: Tedd Smith*



*Billy Graham family – Standing: Franklin, Anne, Gigi, Bunny Seated: Ned, Ruth and Billy*

